Registered No. HSE/49. [Price : Rs.3-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 16] AMARAVATI, FRIDAY, MARCH 31, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 31st March, 2017.

L. A. BILL No. 16 of 2017

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PROTECTION OF DEPOSITORS OF FINANCIAL ESTABLISHMENTS ACT, 1999.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows:-

**Short title and commencement.**

**1.** (1) This Act may be called the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Act, 2017.

(2) It shall come into force on such date as the Government, may, by notification, appoint.

**Amendment of section 2, Andhra Pradesh Act 17 of 1999.**

**2.** In the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Act, 1999 (hereinafter referred to as the Principal Act), in section 2,-

(i) for clause (b), the following clause shall be substituted, namely,-

"(b). 'deposit' includes and shall be deemed always to have included any receipt of money or acceptance of any valuable commodity by any Financial Establishment to be returned after a specified period or otherwise, either in cash or in kind or in the form of a specified service with or without any benefit in the form of interest, bonus, profit or in any other form, but does not include,-

(i) amount raised by way of share capital or by any way of debenture, bond or any other instrument covered under the guidelines given, and regulations made, by the Securities and Exchange Board of India (SEBI), established under the Securities and Exchange Board of India Act, 1992; Act No. 15 of 1992.

(ii) amounts contributed as capital by partners of a firm;

(iii) amounts received from a Scheduled bank or Co-operative bank or any other banking company as defined in clause (c) of Section 5 of the Banking Regulation Act, 1949; — Act No. 10 of 1949.

(iv) any amount received from,-

(a) the Industrial Development Bank of India,

(b) a State Financial Institution,

(c) any Financial Institution specified in or under clause (72) of section 2 of the Companies Act, 2013, — Act No. 18 of 2013.

(d) any other institution that may be specified by the Government in this behalf, or;

(v) amounts received in the ordinary course of business by way of,-

(a) security deposit;

(b) dealership deposit;

(c) earnest money; and

(d) advance against order for goods or services;

(vi) any amount received from an individual or a firm or an association of individuals not being a body corporate registered under any enactment relating to money lending which is for the time being in force in the state.

(vii) deposits raised by companies in compliance with the provisions of sections 73-76 of the Companies Act, 2013.

(viii) Amount raised by unlisted companies by way of share capital or debentures/bonds in compliance with provisions of Chapter III and IV of the Companies Act, 2013.

**Explanation**: Any credit given by a seller to a buyer on the sale of any property (whether movable or immovable) shall not be deemed to be a deposit for the purposes of this clause.".

(ii) for clause (c), the following clause shall be substituted, namely,-

"(c) "Financial Establishment" means an individual, an association of individuals, a firm or a Company registered under the Companies Act, 1956 or the Companies Act, 2013, carrying on the business of receiving deposits under any scheme or arrangement or in any other manner but does not include a corporation or a co-operative society owned or controlled by any State Government or the Central Government or a banking company as defined under clause (c) of section 5 of the Banking Regulation Act, 1949.". — Act No.1 of 1956. Act No.18 of 2013. Act No.10 of 1949.

(iii) after clause (f), the following clause shall be added, namely,-

"(g) "Special Court" means the special court constituted under section 6.".

**Amendment of section 3.**

**3.** For section 3 of the Principal Act, the following section shall be substituted, namely,-

**"Attachment of properties on default of return of deposit.**

3. Notwithstanding anything contained in any other law for the time being in force,-

(i) Where, upon complaints received from a number of depositors that any Financial Establishment defaults the return of deposits after maturity or

fails to pay interest on deposit or fails to provide the service for which deposit has been made, or

(ii) Where the Government have reason to believe that any Financial Establishment is acting in a calculated manner with an intention to defraud the depositors, and if the Government are satisfied that such Financial Establishment is not likely to return the deposits or to make payment of interest or to provide the service, the Government may, in order to protect the interest of the depositors of such Financial Establishment, pass an ad-interim order attaching the money or other property alleged to have been procured either in the name of the Financial Establishment or in the name of any other person from and out of the deposits collected by the Financial Establishment, or if it transpires that such money or other property is not available for attachment or not sufficient for repayment of the deposits, such other property of the said Financial Establishment or the promoter, director, partner or manager or member of the said Financial Establishment or a person who has borrowed money from the Financial Establishment to the extent of his default or such other properties of that person in whose name properties were purchased from and out of the deposits collected by the Financial Establishment, as the Government may think fit and transfer the control over the said money or property to the Competent Authority.".

**4.** In section 4 of the Principal Act,- Amendment of section 4.

(i) in sub- section (3), for the words "fifteen days", the words "thirty days", shall be substituted and the following words shall be added at the end of the sub-section, namely,-

"and for a direction to sell the property so attached by public auction and realize the sale proceeds.";

(ii) after sub-section (4), the following sub-sections shall be added, namely,-

"(5) The Competent Authority shall make an application to the Special court having jurisdiction to try similar cases or deal with the subject matter pertaining to money or property belonging to a Financial Establishment or any person specified in section 3 situated within the territorial jurisdiction of that court for appropriate orders.

(6) For the purpose of crediting and dealing with the money realized by the Competent Authority, he shall open an account in any Scheduled Bank as may be authorized by the Government".

Amendment of section 5.

**5.** For section 5 of the Principal Act, the following section shall be substituted, namely,-

**"Default in repayment of deposits and interests honouring the commitment.**

5. Notwithstanding anything contained in section 3, where any Financial Establishment defaults the return of the deposit or defaults the payment of interest on the deposit or fails to return in any kind or fails to render service for which the deposit have been made, every person, including the promoter, partner, director, manager or any other person or an employee responsible for the management of or conducting of the business of the affairs of such Financial Establishment shall on conviction be punished with imprisonment for a term which may extend to ten years and with fine which may extend to one lakh rupees and such Financial Establishment shall also be liable for a fine which may extend to five lakh rupees.".

Insertion of new sections 5A, 5B and 5C.

**6.** After section 5 of the Principal Act, so amended, the following new sections shall be inserted, namely,-

**"Offence to be cognizable and non-bailable.**

Act No.2 of 1974.

5A. (1) Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973,-

(a) Any offence punishable under this Act is cognizable.

(b) No person accused of an offence punishable for offences under section 5 shall be released on bail or on his own bond unless,-

(i) the Public Prosecutor has been given an opportunity to oppose the application for such release, and

(ii) where the Public Prosecutor opposes the application, the court is satisfied that there are reasonable grounds for believing that he is not guilty of such offence and that he is not likely to commit any offence while on bail.

Act No.2 of 1974.

(2) The limitations on granting of bail specified in clause (b) of sub-section (1) are in addition to the limitations under the Code of Criminal Procedure, 1973 or any other law for the time being in force, on granting of bail.

Act No.2 of 1974.

(3) Notwithstanding anything contained in section 438 of the Code of Criminal Procedure, 1973 no court shall grant anticipatory bail to any person under this Act.

**Report and return by Financial Establishment.**

B. (1) Every Financial Establishment which commences or carries on its business as such in the State of Andhra Pradesh on or after the commencement of this Act shall make a report to the District Collector and the Superintendent of Police of the District or Commissioner of Police mentioning the details about its authority to carry on such business, the location of the Financial Establishment in the State and its Branch Offices, if any, wherever situated, permanent address of every person responsible for the management of, or conducting of the business or affairs of, the Financial Establishment in the State and such other particulars as may be prescribed;

(2) Such report shall be made within seven days from the date on which a Financial Establishment commences or carries on its business as such in the State:

Provided that a Financial Establishment which has been carrying on its business as such prior to the commencement of this Act shall make such report within seven days from the date of commencement of this Act.

(3) Every Financial Establishment shall furnish a quarterly return within one month of the expiry of each quarter of a financial year to the District Collector and the Superintendent of Police of the District/Commissioner of Police in respect of its business and financial position, the area of its investment and the location of the investments of money made by it within and outside the State, if any, and such other particulars of money made by it within and outside the State, if any, and such other particulars as may be prescribed.

(4) Whoever fails to submit report required under sub-section (1) or (2) or fails to furnish return under sub-section (3) shall be punishable with fine which may extend to fifty thousand rupees.

**Compounding of offence.**

5C. (1) An offence punishable under section 5 may, before the institution of the prosecution, be compounded by the Competent Authority and after the institution of the prosecution, be compounded by the Competent Authority with the permission of the Special Court on payment of the entire amount due to the depositors with or without interest.

(2) Where an offence has been compounded under sub-section (1), no proceeding or further proceeding, as the case may be, shall be taken or continued against the offender in respect of the offence so compounded and the offender, if in custody, shall be discharged forthwith.".

Amendment of section 6.

7. In section 6 of the Principal Act,-

(i) in sub-section (1), for the words "a District and Sessions Court as a Special Court", the words "one or more special courts for such area or areas or such case or cases as may be specified in the notification which shall be presided by an officer belonging to the Andhra Pradesh Higher Judicial Service", shall be substituted;

(ii) after sub-section (3), the following sub-section shall be inserted, namely,-

"(3A). When trying any case, the Special Court may also try any offence, other than an offence specified in section 5, with which the accused may, under the Code of Criminal Procedure, 1973, be charged at the same trial."

Act No.2 of 1974.

(iii) in sub-section (4), after the word "money", the words "attached or", shall be inserted;

Amendment of section 7.

8. In section 7 of the Principal Act,-

(i) in sub-section (1), after the words "calling upon", the words "the said establishment or the said person", shall be inserted; and after the word "absolute", the words "and why the properties so attached should not be sold in public auction.", shall be added;

(ii) in sub-section (2), after the word "issued", the following expression shall be inserted, namely,-

"under sub-section (1)"

(iii) in sub-section (4), after the word "absolute", the words "and direct the Competent Authority to sell the property so attached by public auction and realize the sale proceeds.", shall be inserted.

(iv) in sub-section (6), after the words "the Special Court shall pass an order", the expression "within a period of one hundred and eighty days from the date of receipt of an application under sub-section (3) of section 4, either" shall be inserted; and after the words "or cancelling the ad-interim order of attachment", the words "and then direct the Competent Authority to sell the property so attached by public auction and realize the sale proceeds." shall be added.

(v) after sub-section (6), the following sub-sections shall be inserted, namely,-

"(7) The special court shall, on an application by the Competent Authority, pass such order or issue such direction as may be necessary for the equitable distribution among the depositors of the money attached or realized out of the sale.

(8) In case the money realized from sale of property attached is not enough to cover the shortfall, the special court may impose fine on every person, including the promoter, partner, director, manager or any other person or an employee responsible for the management of or conducting of the business of the affairs of such Financial Establishment to cover the shortfall as may be necessary for the purpose of repayment to the depositors.

(9) Where an application is made by any person duly authorized or specified by any other State Government under similar enactment empowering him to exercise control over any money or property or assets attached by the State Government, the Special Court shall exercise all its powers, as if such an application were made under this Act and pass appropriate order or direction on such application, so as to give effect to the provisions of such enactment.".

**9.** In section 9 of the Principal Act, for the words "refrain from passing the order of attachment", the expression "refrain from passing the order under sub-section (6) of section 7" shall be substituted. Amendment of section 9.

**10.** In section 12 of the Principal Act, in the marginal heading after the words "Special Government Pleader", the words "for each of the Special Court" shall be inserted and in the section for the words "appoint an Advocate", the words "appoint one or more Advocates" shall be substituted; Amendment of section 12.

**11.** In section 16 of the Principal Act, for the words "any person", the words "the Government or the Competent Authority or an officer or employee of the Government" shall be substituted. Amendment of section 16.

Amendment of section 17.

**12.** In section 17 of the Principal Act,-

(i) the existing section 17 shall be re-numbered as 17(1);

(ii) after sub-section (1) so re-numbered, the following sub-section shall be added, namely;

"(2) Every order made under this section shall be laid, as soon as may be after it is made, before the State Legislature".

-

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Act, 1999 was enacted mainly to protect the deposits made by the public in financial establishments. During the course of implementation of the provisions of the said Act, it is noticed that there is need for introducing certain regulations in order to prevent the Financial Establishments from suddenly disappearing and also for widening the definition of the term 'deposit'. It is also felt necessary to make bail provisions stringent and also to make a provision for compounding of offences.

To safeguard the interests of the gullible public who deposit their hard earned money in the Private Financial Institutions, Government have felt it necessary to amend the existing the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Act, 1999 (Act No. 17/1999) in a transparent and effective way with wider definition to the Act. The Amendment to the Act will also help in quickly disposing the financial fraud cases that are pending in the courts for adjudication, resulting in disposal of illegal assets acquired by the defunct financial companies and distributing the money among the cheated public.

In implementing the Act for the past few years, it has been felt necessary, to bring the following changes to the said Act,-

(i) Financial Establishment has to file Reports and Returns, which will enable prompt identification or probable fraudsters;

(ii) Failure to render service is also made an offence;

(iii) The offences under this Act are made cognizable and non-bailable;

(iv) The auctioning procedure is expressly provided;

(v) A specific provision for compounding of offences has been provided, so as to provide for quicker relief to the victims.

(vi) To specify maximum limit of 180 days within which the Special Court shall make ad-interim order of attachment absolute under the Act.

(vii) To raise the limit of fifteen days to thirty days within which the competent authority may file application before Competent Court for making ad-interim order absolute by amending section 4.

To achieve the above objects, it has been decided to amend the said Act, suitably.

This Bill seeks to give effect to the above decisions.

**NIMMAKAYALA CHINARAJAPPA**
DY. CM & MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3) and 6 of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the State Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

NIMMAKAYALA CHINARAJAPPA
DY. CM & MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2017, after it is passed by both the Houses of the State Legislature may be reserved by the Governor for the consideration and assent of the President, under article 254 (2) of the Constitution of India.

**NIMMAKAYALA CHINARAJAPPA**
DY. CM & MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, మార్చి 31వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 16వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ చట్టము, 1999ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ చట్టము, 1999లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (బి)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,- 1999లోని 17వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

"(బి). 'డిపాజిట్' అను పదములో వడ్డీ, బోనసు, లాభము లేదా ఏదేని ఇతర రూపంలో, నిర్దిష్ట సేవ రూపంలో లేదా ఏవిధమైన ప్రయోజనం లేకుండా, నిర్దిష్ట కాలావధి తరువాత లేదా ఇతర విధంగా, నగదు లేదా వస్తురూపంలో ఏదేని ఆర్థిక సంస్థ వాపసుచేయు, ఏదేని పైకపు రశీదు లేదా ఏదైన విలువైన సరుకు చేరియుండును మరియు ఎల్లప్పుడు చేరి యుండునట్లు భావించవలెను. అయితే ఈ క్రిందివి చేరి యుండవు,-

(i) సెక్యూరిటీలు మరియు భారత మారకపు బోర్డు చట్టము, 1992 క్రింద ఏర్పాటు చేయబడిన సెక్యూరిటీలు మరియు భారత మారకపు బోర్డు (ఎస్ఇబిఐ) ద్వారా ఇవ్వబడిన మార్గ దర్శకములు మరియు చేయబడిన వినియమముల క్రింద వర్తించు వాటామూలధనం లేదా ఏవిధంగానైనను డిబెంచరు ద్వారా బాండు లేదా ఏదేని ఇతర పత్రము ద్వారా పొందిన పైకము; 1992 లోని 15వ చట్టము.

(ii) ఒక ఫర్మ్ యొక్క భాగస్వాములు మూలధనం రూపంలో చందాగా ఇచ్చిన మొత్తములు;

(iii) అనుసూచిత బ్యాంకు లేదా సహకార బ్యాంకు లేదా బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 యొక్క 5వ పరిచ్ఛేదపు ఖండము (సి)లో నిర్వచించబడిన ఇతర బ్యాంకింగు కంపెనీ నుండి స్వీకరించిన మొత్తములు: 1949 లోని 10వ చట్టము.

(iv) ఈ క్రింది వాటినుండి స్వీకరించిన ఏదేని మొత్తము,-

(ఎ) భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు;

(బి) రాష్ట్ర ఆర్థిక సంస్థ;

(సి) కంపెనీల చట్టము, 2013 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (72)లో లేదా క్రింద నిర్దిష్టపరచబడిన ఏదేని ఆర్థిక సంస్థ; 2013 లోని 18వ చట్టము.

(డి) ఈ విషయములో ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి ఏదేని ఇతర సంస్థ, లేదా

(v) ఈ క్రింది వాటి రూపంలో, వ్యాపార సాధారణ శైలిలో స్వీకరించిన మొత్తములు,-

(ఎ) సెక్యూరిటీ డిపాజిట్;

(బి) డీలరుషిప్పు డిపాజిట్;

(సి) బయానా పైకము; మరియు

(డి) వస్తువులు లేదా సేవల కొరకైన ఉత్తరువు పై అడ్వాన్సు.

(vi) ఎవరేని వైయక్తిక వ్యక్తి, ఒక ఫర్మ్, లేదా రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న డబ్బు అప్పు ఇవ్వడానికి సంబంధించిన ఏదేని శాసనము క్రింద రిజిస్టరైన నిగమిత సంస్థ కానట్టి వ్యక్తుల యొక్క అసోసియేషను నుండి పొందిన ఏదైని పైకము.

(vii) కంపెనీల చట్టము, 2013 యొక్క 73-76 పరిచ్ఛేదముల యొక్క నిబంధనలను పాటిస్తూ కంపెనీలు స్వీకరించిన డిపాజిట్లు.

(viii) కంపెనీల చట్టము, 2013 యొక్క అధ్యాయము-3 మరియు అధ్యాయము-4 యొక్క నిబంధనలను పాటిస్తూ వాటా మూలధనము లేదా డిబెంచర్లు/బాండ్ల రూపంలో జాబితాలో చేర్చబడని కంపెనీలు స్వీకరించిన మొత్తము.

**విశదీకరణ :** ఈ ఖండపు ప్రయోజనము నిమిత్తము (చర స్థిరాస్తి ఏదైనను) ఏదేని ఆస్తి అమ్మకముపై కొనుగోలు దారుడు, విక్రయదారు ఇచ్చే ఏదేని పరపతిని డిపాజిట్‌గా భావించబడరాదు.".

(ii) ఖండము (సి)కి బదులుగా, ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

1956లోని 1వ చట్టము.
2013లోని 18వ చట్టము.

(సి) "ఆర్థిక సంస్థ" అనగా ఏదేని పథకము లేదా ఏర్పాటు క్రింద లేదా ఏదేని ఇతర రీతిలో డిపాజిట్లను స్వీకరించి వ్యాపారమును సాగించు వైయక్తిక, లేదా వ్యక్తుల అసోసియేషను లేదా ఫర్మ్ లేదా కంపెనీల చట్టము, 1956 లేదా కంపెనీల చట్టము, 2013 క్రింద రిజిష్టరు చేయబడిన కంపెనీ లేక ఫర్మ్ అని అర్థము. అయితే ఈ పదపరిధి యందు ఏదేని రాష్ట్ర ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వము స్వామ్యము కలిగిఉండి, నియంత్రణ వహించు కార్పొరేషను లేదా సహకార సంఘము లేదా బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 యొక్క 5వ పరిచ్ఛేదము యొక్క ఖండము (సి) క్రింద నిర్వచించబడిన బ్యాంకింగు కంపెనీ చేరియుండదు.

1949 లోని 10వ చట్టము.

(iii) ఖండము (ఎఫ్) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(జి) "ప్రత్యేక న్యాయస్థానము" అనగా 6వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక న్యాయస్థానము అని అర్థము.".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 3వ పరిచ్ఛేదమునకు బదులుగా, ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను. అదేదనగా,-

"డిపాజిటును తిరిగి ఇచ్చుటలో వ్యతిక్రమము జరిగినపుడు ఆస్తుల జప్తు.

3. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ,-

(i) గడువు తీరిన తరువాత లేదా డిపాజిటుపై వడ్డీ చెల్లించుటకు విఫలమైన లేదా చేసిన డిపాజిటుకు సేవను సమకూర్చుటలో విఫలమైన ఏదేని ఆర్థిక సంస్థ డిపాజిట్లను తిరిగి ఇచ్చుటలో వ్యతిక్రమము జరిపినదని అనేక మంది డిపాజిటర్ల నుండి ఫిర్యాదులు అందినయెడల, లేదా;

(ii) ఏదేని ఆర్థిక సంస్థ ఉద్దేశపూర్వకంగా డిపాజిటర్లను మోసగించు ఉద్దేశముతో వ్యవహరించుచున్నదని ప్రభుత్వము విశ్వసించుటకు కారణమున్న యెడల మరియు అట్టి ఆర్థిక సంస్థ డిపాజిట్లను తిరిగి ఇచ్చుటను, వడ్డీని చెల్లించుటను లేదా సేవ ఏర్పాటు చేయుటను చేయలేకపోవచ్చునని ప్రభుత్వము రూఢిగా అభిప్రాయపడినచో, అట్టి ఆర్థిక సంస్థ యొక్క డిపాజిటర్ల హితములను కాపాడేందుకుగాను, ఆ సంస్థ సేకరించిన డిపాజిట్ల నుండి ఆ సంస్థ పేరునగాని లేదా ఎవరేని ఇతర వ్యక్తి పేరున గాని ఆర్జించినట్లు చెప్పబడిన డబ్బు లేదా ఇతర ఆస్తిని జప్తు చేయుచూ ప్రభుత్వము మధ్యకాలీన ఉత్తర్వు జారీ చేయవచ్చును లేదా అట్టి డబ్బు లేదా ఇతర ఆస్తి జప్తుకు లభ్యంగా లేదని లేదా డిపాజిట్లను తిరిగి చెల్లించుటకు సరిపడినంతగా లేదని కనుగొనబడినచో ప్రభుత్వము, తాను సబబని భావించు రీతిలో సదరు ఆర్థిక సంస్థ యొక్క ప్రమోటరు, డైరెక్టరు, భాగస్వామి లేదా మేనేజరు లేదా సభ్యునియొక్క అట్టి ఇతర ఆస్తిపైగల లేదా వ్యతిక్రమణ మేరకు అట్టి ఆర్థిక సంస్థ నుండి డబ్బు అప్పు తీసుకున్న వ్యక్తి యొక్క ఇతర ఆస్తిపై గల లేదా ఆర్థిక సంస్థ ద్వారా సేకరించబడిన డిపాజిట్ల నుండి లేదా డిపాజిట్లలో తన పేరుపై ఆస్తులను కొనుగోలు చేసిన వ్యక్తి యొక్క ఇతర ఆస్తులపై గల మరియు సదరు డబ్బు లేదా ఆస్తిపై గల నియంత్రణను సమర్థ ప్రాధికారమునకు బదిలీ చేయవచ్చును.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు 4వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (3)లో "పదిహేను దినములు" అను పదములకు బదులుగా "ముప్పది దినములు" అను పదములను ఉంచవలెను మరియు ఉప-పరిచ్ఛేదము చివరన ఈ క్రింది పదములను చేర్చవలెను, అవేవనగా :-

"మరియు పబ్లిక్ వేలం ద్వారా అట్లు జప్తు చేయబడిన ఆస్తిని అమ్ముటకైన ఆదేశము కొరకై మరియు అమ్మకపు రాబడులను విడుదల చేయవలెను.";

(ii) ఉప-పరిచ్ఛేదము (4) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా :-

"(5) సమర్థ ప్రాధికారి, ఆర్థిక సంస్థకు చెందిన డబ్బు లేదా ఆస్తికి సంబంధించిన విషయమును పరిష్కరించు లేదా అదే విధమైన కేసులను విచారించు అధికారితా పరిధిగల ప్రత్యేక న్యాయస్థానమునకు లేదా సదరు న్యాయస్థానపు ప్రాదేశిక అధికారితా పరిధిలోగల 3వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ఎవరేని వ్యక్తికి, యుక్తమైన ఉత్తర్వుల నిమిత్తం దరఖాస్తు చేయవలెను.

(6) సమర్థ ప్రాధికారిచే విడుదల చేయబడిన డబ్బును జమచేయు, నిర్వహించు నిమిత్తం, ప్రభుత్వముచే ప్రాధికారమొసగబడినట్టి ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో అతను ఖాతాను తెరువవలెను.".

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 5వ పరిచ్ఛేదమునకు బదులుగా, ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను. అదేదనగా,-

"నిబద్ధతను ఆచరించుటలో డిపాజిట్లను, వడ్డీలను తిరిగి చెల్లించుటలో వ్యతిక్రమణ.

5. 3వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికినీ ఏదేని ఆర్థిక సంస్థ డిపాజిటును తిరిగి ఇచ్చుటలో వ్యతిక్రమణలు జరిగినచో లేదా డిపాజిటుపై వడ్డీని చెల్లించుటలో వ్యతిక్రమణలుజరిగినచో లేదా ఏదేని రూపేణ తిరిగి ఇచ్చుటలో విఫలమైనచో లేదా చేసిన డిపాజిటును తిరిగి ఇచ్చుటలో విఫలమైనచో ఆ ఆర్థిక సంస్థ యొక్క ప్రమోటరు, భాగస్వామి, డైరెక్టరు, మేనేజరుతోసహా, సదరు ఆర్థిక సంస్థ యొక్క యాజమాన్యం లేదా వ్యవహారముల కార్యకలాప నిర్వహణకు బాధ్యత వహించు ఎవరేని ఇతర వ్యక్తి లేదా ఉద్యోగి దోషస్థాపితుడైన యెడల పది సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతో మరియు ఒక లక్ష రూపాయలదాకా ఉండగల జరిమానాతో శిక్షింపబడవలెను మరియు సదరు ఆర్థిక సంస్థ కూడా, ఐదు లక్షల రూపాయల దాకా ఉండగల జరిమానాకు పాత్రమగును.".

5ఎ, 5బీ మరియు 5సీ అను కొత్త పరిచ్ఛేదములను చొప్పించుట.

6. అట్లు సవరించబడిన ప్రధాన చట్టపు 5వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

"సంజ్ఞేయము చేయుదగిన మరియు జామీనుకు యోగ్యముకాని అపరాధము.

1974లోని 2వ చట్టము.

5-ఎ(1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ,-

(ఎ) ఈ చట్టము క్రింద శిక్షార్హమయిన ఏదేని అపరాధము సంజ్ఞేయము చేయదగినదై ఉండును.

8. ప్రధాన చట్టపు 7వ పరిచ్ఛేదములో,- 7వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో,- "తెలుపవలసినదిగా కోరుతూ" అను పదముల తరువాత "సదరు సంస్థ లేదా సదరు వ్యక్తి" అను పదములను చొప్పించవలెను; మరియు "పూర్తిగా" అను పదము తరువాత "మరియు ఆ విధంగా జప్తు చేయబడిన ఆస్తులను బహిరంగ వేలం ద్వారా ఎందుకు విక్రయించరాదు" అను పదములను చేర్చవలెను;

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో "జారీ చేయబడిన" అను పదము తరువాత, ఈ క్రింది పదబంధమును చొప్పించవలెను, అదేదనగా,-

"ఉప-పరిచ్ఛేదము (1) క్రింద.".

(iii) ఉప-పరిచ్ఛేదము (4)లో "పూర్తిగా" అను పదము తరువాత "మరియు బహిరంగ వేలం ద్వారా ఆ విధంగా జప్తు చేయబడిన ఆస్తిని బహిరంగ వేలంలో విక్రయించుటకు మరియు విక్రయ రాబడులను రాబట్టవలసినదని సమర్థ ప్రాధికారిని ఆదేశించవలెను" అను పదబంధమును చొప్పించవలెను.

(iv) ఉప-పరిచ్ఛేదము (6)లో,- "ప్రత్యేక న్యాయస్థానము ఒక ఉత్తర్వును జారీ చేయవలెను" అను పదముల తరువాత "4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద దరఖాస్తు అందిన తేదీ నుండి నూట ఎనభై దినముల కాలావధి లోపలనైనను" అను పదబంధమును చొప్పించవలెను; మరియు "లేదా జప్తు యొక్క మధ్యకాలీన ఉత్తర్వును రద్దు చేయుచూ" అను పదముల తరువాత "మరియు బహిరంగ వేలం ద్వారా ఆ విధముగా జప్తు చేసిన ఆస్తిని విక్రయించుటకు మరియు విక్రయ రాబడులను రాబట్టవలసినదని సమర్థ ప్రాధికారిని ఆదేశించవలెను" అను పదములను చేర్చవలెను;

(v) ఉప-పరిచ్ఛేదము (6) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా:-

"(7) సమర్థ ప్రాధికారి చేసిన దరఖాస్తుపై ప్రత్యేక న్యాయస్థానము జప్తు చేయబడిన డబ్బు లేదా విక్రయ రాబడుల నుండి వసూలైన డబ్బును డిపాజిటర్ల మధ్య సమానంగా పంపిణి చేయడానికి అవసరమైనట్టి విధంగా అట్టి ఉత్తరువును లేదా ఆదేశాన్ని జారీ చేయవలెను.

(8) జప్తుచేయబడిన ఆస్తి విక్రయరాబడుల నుండి వసూలు అయిన డబ్బు, లోటును భర్తిచేయడానికి సరిపడని సందర్భములో డిపాజిటర్లకు తిరిగి చెల్లించే నిమిత్తము అవసరమగునట్టి మరియు లోటును భర్తీ చేయటానికై సదరు ఆర్థిక సంస్థ ప్రమోటరు, భాగస్వామి, డైరెక్టరు, మేనేజరు లేదా ఎవరేని ఇతర వ్యక్తి లేదా యజమాన్యానికి బాధ్యత వహించదగు ఒక ఉద్యోగి లేదా అట్టి ఆర్థిక సంస్థ వ్యాపార వ్యవహారాలను నిర్వహిస్తున్నట్టి వ్యక్తితో సహా ప్రతివ్యక్తిపై ప్రత్యేక న్యాయస్థానము జరిమానాను విధించవచ్చును.

(9) రాష్ట్ర ప్రభుత్వముచే జప్తు చేయబడిన ఏదేని డబ్బు లేదా ఆస్తి లేదా ఆస్తులపై నియంత్రణను వినియోగించటానికై, సరిఅయిన విధంగా అధికారం ఇవ్వబడిన లేదా ఏదేని ఇతర

రాష్ట్ర ప్రభుత్వముచే అదే విధమైన శాసనము క్రింద అధికారము ఇవ్వబడిన ఎవరేని వ్యక్తి దరఖాస్తు చేసినపుడు, అట్టి దరఖాస్తు ఈ చట్టము క్రింద చేసినట్లుగా భావించి, ప్రత్యేక కోర్టు తన అధికారాలన్నింటిని వినియోగించవచ్చును మరియు అట్టి దరఖాస్తుపై అట్టి చట్టములోని నిబంధనలు అమలు కాబడే విధంగాను తగిన ఉత్తర్వు లేదా ఆదేశాన్ని జారీ చేయవలెను.

9వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టములోని 9వ పరిచ్ఛేదములో, "జప్తు ఉత్తర్వును జారీచేయుట నుండి విరమించుకొనవచ్చును" అను పదముల తరువాత "7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద ఉత్తర్వును జారీ చేయుట నుండి విరమించుకొనవచ్చును" అను పదబంధమును ఉంచవలెను.

12వ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టపు 12వ పరిచ్ఛేదములోని మార్జినలు శీర్షికలో,-

"ప్రత్యేక ప్రభుత్వ ప్లీడరు" అను పదముల తరువాత "ప్రతి ఒక ప్రత్యేక న్యాయస్థానము కొరకు" అను పదములకు చొప్పించవలెను." మరియు పరిచ్ఛేదములో "అడ్వకేటును నియమించవలెను" అను పదములకు బదులుగా "ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అడ్వకేట్లను నియమించవలెను" అను పదములను ఉంచవలెను.

16వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టములోని 16వ పరిచ్ఛేదములో గల "ఎవరేని వ్యక్తి" అను పదములకు బదులుగా "ప్రభుత్వము లేదా సమర్థ ప్రాధికారి లేదా అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగి" అను పదములను ఉంచవలెను.

17వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టపు 17వ పరిచ్ఛేదములో,-

(i) ప్రస్తుతమున్న 17వ పరిచ్ఛేదమును 17(1)గా తిరిగి అంకె వేయవలెను;

(ii) ఆ విధముగా తిరిగి అంకె వేయబడిన ఉప-పరిచ్ఛేదము (1) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా ,-

"(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వును అది చేయబడిన వెంటనే రాష్ట్ర శాసన మండలి సమక్షమున ఉంచవలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

ప్రధానంగా ఆర్థిక సంస్థలలో ప్రజలచే చేయబడిన డిపాజిట్ల రక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ చట్టము, 1999 చేయబడింది. ఈ చట్టపు నిబంధనలను అమలు చేయడంలో, సదరు సంస్థలు అకస్మాత్తుగా అదృశ్యమవడం మరియు టరమ్ డిపాజిట్ నిర్వచనాన్ని విస్తృతపరచేటటువంటి చర్యల నుండి వాటిని నివారించడానికిగాను కొన్ని వినియమములను చేర్చవలసిన అవసరాన్ని గుర్తించడం జరిగింది. అంతేకాక బెయిలు నిబంధనలను కఠినతరం చేయడం మరియు అపరాధముల రాజీకి అవసరమైన నిబంధనను చేయడం కూడా అవసరమని భావించడం జరిగింది.

ప్రైవేటు ఆర్థిక సంస్థలలో, తాము ఎంతో కష్టించి సంపాదించుకొనిన పైకమును డిపాజిటు చేసే అమాయకపు ప్రజల హితములను సంరక్షించడానికి ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ చట్టము, 1999 (1999లోని 17వ చట్టము)నకు పారదర్శకమైన మరియు పటిష్టమైన విస్తృత నిర్వచనము ద్వారా సవరించవలసిన అవసరం ఉన్నట్లు ప్రభుత్వం భావించింది. చట్టమునకు చేసే సవరణ మూలంగా, న్యాయస్థానములలో పెండింగులో ఉన్న ఆర్థిక వైఫల్యాలకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించడానికి కూడా తోడ్పడగలదని ఆశించడం జరుగుతున్నది. తద్వారా ఉనికియే లేని ఆర్థిక కంపెనీల అక్రమార్జిత ఆస్తులను పరిష్కరించి సదరు పైకమును వంచిత ప్రజలకు పంపిణీ చేయడానికి వీలవుతుంది.

ఈ చట్టమును అమలు పరచడంలో గత కొన్ని సంవత్సరాలలో, సదరు చట్టమునకు, ఈ క్రింది మార్పులు చేయడం చాలా అవసరమని భావించడం జరిగింది,-

(i) ఆర్థిక సంస్థలు, రిపోర్టులను మరియు రిటర్నులను తప్పనిసరిగా దాఖలు చేయవలసి ఉండుట. అందువలన వాటిని సక్రమముగా గుర్తించడానికి లేదా భవిష్యత్తులో అవి చేయబోయే మోసాలను గమనించడానికి వీలవుతుంది.

(ii) సరైన సేవలను సమకూర్చడంలో వైఫల్యము చెందడం కూడా, అపరాధంగా పరిగణించుట;

(iii) ఈ చట్టము క్రింది అపరాధములు సంజ్ఞేయము చేయదగినవిగాను, బెయిలు ఇవ్వదగనివిగాను పరిగణించుట.

(iv) వేలం వేయు ప్రక్రియను స్పష్టము చేయవలసి ఉండుట.

(v) అపరాధముల రాజీకి నిర్దిష్టమైన నిబంధనను చేసి బాధితులకు సత్వర ఉపశమనం కలిగించుట.

(vi) ప్రత్యేక న్యాయస్థానము చట్టము క్రింద తాత్కాలిక సంపూర్ణ జప్తు ఉత్తరువు చేయుటకు 180 దినముల గరిష్ఠ కాలావధిని నిర్ధిష్టపరచుట.

(vii) 4వ పరిచ్ఛేదమును సవరించుట ద్వారా ప్రత్యేక న్యాయస్థానము తాత్కాలిక సంపూర్ణ ఉత్తరువు చేయుటకు ముందు సమర్థ ప్రాధికారి దరఖాస్తు దాఖలు చేయు పదిహేను దినముల పరిమితిని ముప్పై దినములకు పెంచుట.

పై లక్ష్యములను సాధించేందుకు సదరు చట్టమును తగురీతిగా సవరించడానికి నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయములను అమలు పరచుటకు ఉద్దేశిస్తున్నది.

**నిమ్మకాయల చినరాజప్ప,**

ఉప-ముఖ్యమంత్రి,

హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1(3), మరియు 6లు వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు లేదా నియమములు చేయుటకును మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు చేసిన నియమములు లేదా జారీ చేసిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించబడినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

నిమ్మకాయల చినరాజప్ప,
ఉప-ముఖ్యమంత్రి,
హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ (సవరణ) బిల్లు, 2017ని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము గవర్నరు ప్రత్యేకించవలెను.

**నిమ్మకాయల చినరాజప్ప,**
ఉప-ముఖ్యమంత్రి,
హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.